ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU తెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 234
శనివారం 05 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలోకి తెచ్చింది చంద్రబాబే: కాలవ శ్రీనివాసులు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పునాదులు వేశారన్న కాలవ శ్రీనివాసులు

సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ చంద్రబాబు పాలన సాగిస్తున్నారని కితాబు

ఎన్టీఆర్ కలలను నెరవేర్చేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను నిబద్ధతతో ఆచరణలోకి తీసుకొచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొనియాడారు. అనంతపురంలో నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ▶ 2లో

‘ఇస్రో’ విజయం.. దేశానికి గర్వకారణం: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 04)

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన చరిత్రాత్మక విజయాన్ని ప్రధాని మోదీ అభినందించారు. జీఎస్ఎల్వీ-ఎఫ్17 మిషన్ విజయవంతం కావడం.. దేశానికి గర్వకారణమంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అంతరిక్ష రంగంలో భారత సాంకేతిక సామర్థ్యానికి ఇది మరొక నిదర్శనమంటూ ప్రధాని ప్రశంసలు కురిపించారు. “ఇస్రో సాధించిన మరొక అద్భుతమైన విజయం ఇది. మన దేశానికి ఇది ఎంతో గర్వకారణమైన క్షణం. జియోసింక్రోనస్ కక్ష్య నుంచి భారత్ ప్రయోగించిన మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్ ఈవోఎస్-05.. జీఎస్ఎల్వీ-ఎఫ్17 ద్వారా జరిగిన ఈ విజయవంతమైన ప్రయోగం.. భారత అంతరిక్ష రంగం సాధిస్తోన్న అత్యుత్తమ ప్రగతికి, ఆవిష్కరణలకు, విస్తృత సామర్థ్యాలకు ప్రతీకగా నిలిచింది. ఇస్రో, భారతీయ పరిశ్రమల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యం మన అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకువెళ్లడంతో పాటు.. ఈ రంగంలో ▶ 2లో

ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు నేడు కీలక భేటీ

పీఆర్సీ, కరవు భత్యం తదితర అంశాలపై చర్చించనున్న సీఎం

నిన్న చంద్రబాబును కలిసిన ఏపీ జేఏసీ నేతలు

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ముఖ్యమంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేపు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలుతో పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు.నిన్న సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందరపడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

రేర్ఎర్త్ పాలసీతో 65 వేల ఉద్యోగాలు

గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

కొత్తగా ఏర్పాటుచేసిన ల్యాబ్‌ను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

బీచ్‌శాండ్ ఖనిజ వనరుల ఆధారంగా ఏపీ టైటానియం అండ్ రేర్ఎర్త్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందిస్తున్నామని, దీనిద్వారా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు సాధన, 65 వేల మందికి ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్యమని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళగిరి మయూరి టెక్‌పార్క్‌లోని గనుల శాఖ కొత్త కార్యాలయంలో కెమికల్ ల్యాబ్, కమాండ్ కంట్రోల్ రూమ్, మైన్స్ ఎగ్జిబిషన్ రూమ్, కాన్ఫరెన్స్ హాల్ తదితరాలను మంత్రి గురువారం ప్రారంభించారు. అనంతరం అన్ని జిల్లాల గనుల శాఖ అధికారులతో సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు 18 వేల ఏఎన్‌పీఆర్ కెమెరాలు ఏర్పాటుచేసేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఉచిత ఇసుక విధానంలో 2.1 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరా చేసినట్లు వెల్లడించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిల్వ కేంద్రాల్లో ఇసుక నిల్వలు పూర్తిస్థాయిలో ఉండాలన్నారు. 2024-25తో పోలిస్తే.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ▶ 2లో

అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం: జగన్

- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ‘ఎక్స్’ వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన ‘పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే’ (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. ▶ 2లో

రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే: పవన్ కల్యాణ్

- పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు
- రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్
- పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు
- స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

పుష్కర కాలంగా పన్ను ఎగవేత : 2016 నుంచి కాటేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల ▶ 2లో

నిర్ణీత గడువులోగా సమాచారం ఇవ్వాలి

మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

జిల్లాలో జనగణన హ్యాండ్ బుక్ తయారీకి సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని ఆయా విభాగాధిపతులకు కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు. కలెక్టరేట్‌లో జనగణన-2027లో భాగంగా ఉన్నతస్థాయి సమన్వయ సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 28 మండలాలు, మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ప్రతి రెవెన్యూ గ్రామం, పట్టణం వారీగా సంబంధిత అధికారులు ఈనెల 7వతేదీ లోగా తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు సమాచారం ▶ 2లో

స్థానిక ఎన్నికలే లక్ష్యం.. ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ

ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయంపై విస్తృత చర్చ

క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలని నాయకుల నిర్ణయం

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో ▶ 2లో

మొదటిపేజీ తరువాయి

‘ఇస్రో’ విజయం.. దేశానికి గర్వకారణం: మోదీ

మన సమర్థతను మరింత బలోపేతం చేస్తోంది” అని మోదీ రాసుకొచ్చారు.

శుక్రవారం తెల్లవారుజామున 2.55 గంటలకు షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 వాహకనౌక మేఘాలను చీల్చుకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ వ్యోమనౌక ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని సబ్-జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్(సబ్-జీటీఓ)లోకి కచ్చితత్వంతో ప్రవేశపెట్టింది. సరిహద్దుల్లో శత్రు దేశాలు సైనిక స్థావరాలను ఎంత రహస్యంగా దాచినప్పటికీ.. వాటిని ఇట్టే పసిగట్టే సత్తా ఈ ఉపగ్రహానికి ఉంది. భవిష్యత్తులో ప్రకృతి విపత్తులను, వాటి తీవ్రతను ఇది అంచనా వేయనుంది.

రేర్‌ఎర్త్ పాలసీతో 65 వేల ఉద్యోగాలు

గనుల శాఖ రాబడి 32 శాతం పెరిగిందన్నారు. కొత్త లీజుల వేలం ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో గనుల శాఖ సంచాలకులు డబ్ల్యూబీ చంద్రశేఖర్, అదనపు సంచాలకులు శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై

కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం: జగన్

దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు.

అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ ‘రెడ్ బుక్ గవర్నెన్స్’ మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే: పవన్ కల్యాణ్

మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు.

గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యం

అధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారు.

ఇక ఉపేక్షించేది లేదు..

నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు.

ఈ నేపథ్యంలో తక్షణమే సమస్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. ‘స్వచ్ఛ గోదావరి – పవిత్ర పుష్కరాలు’ నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

నిర్ణీత గడువులోగా సమాచారం ఇవ్వాలి

అందించాలని ఆదేశించారు. విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, కమ్యూనికేషన్, రవాణా, విద్యుత్తు, భూవినియోగం, మురికివాడలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం అందజేయాలని చెప్పారు. అధికారులు అందించే సమాచారం తప్పనిసరిగా ధ్రువీకరించాలని చెప్పారు. సమాచారాన్ని తహసీల్దార్లు, కమిషనర్లు, క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆ సమాచారం జిల్లా సెన్సెస్ హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ) యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రాంతీయ ప్రణాళిక, సామాజిక-ఆర్థిక విధానాల రూపకల్పనకు డీసీహెచ్‌బీ కీలక పత్రమని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర జనగణన సహాయ సంచాలకుడు ఎం.శ్రీనివాసరావు శాఖల వారీగా అందించాల్సిన సమాచారాన్ని వివరించారు. డీఆర్వో అద్దెయ్య, జిల్లా జనగణన ఇన్‌ఛార్జి సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ‘సర్’ ప్రక్రియ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - 2026 (సర్) ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వివేక్‌యాదవ్ సర్ ప్రక్రియపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ప్రజలు, రాజకీయపార్టీల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకుని సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు తెలిపేందుకు గడువును ఈనెల 10 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. గడువు పొడిగించిన అంశంపై ప్రజలకు ప్రచారమాధ్యమాల ద్వారా తెలియజేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫారం 6 కింద 5258, ఫారం 7 కింద 85, ఫారం 8 కింద 3878 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సీఈవోకు వివరించారు. వీటిని వారం రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి సమావేశంలో డీఆర్వో అద్దెయ్య, ఆర్డీవో బాలకృష్ణ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలే లక్ష్యం.. ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ

అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, నాయకులు-కార్యకర్తల మధ్య ఐక్యత వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించారు. గ్రామ, మండల స్థాయిలలో కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు.


క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని, ఐక్యంగా పనిచేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలోకి తెచ్చింది చంద్రబాబే: కాలవ శ్రీనివాసులు

పేదల సంక్షేమం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ఆత్మగౌరవ పాలనే ధ్యేయంగా ఎన్టీఆర్ వేసిన పునాదులపైనే చంద్రబాబు నేడు సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు.తెలుగుజాతి వికాసం కోసం ఎన్టీఆర్ కన్న కలలను నెరవేర్చేందుకు చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచేలా ‘దీపం’ పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, కొత్త పింఛన్ల మంజూరు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని వెల్లడించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకితం అవుతూ, పార్టీ శ్రేణులంతా ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

కడవకుదురులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 4)



మండలంలోని కడవకుదురు శ్రీకృష్ణుని ఆలయంలో యాదవ పూజారి శివప్రసాద్, పెద్ద గోల్లల నక్కల పెద్ద ముత్తయ్య,కోండేపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఆలయాన్ని పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.శుక్రవారం తెల్లవారుజాము నుంచే వేణుగోపాలుడి ఆలయాలకు భక్తులు క్యూకట్టారు. ఉదయం నుంచే పూజారి అధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద గోల్ల యాదవ సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సాయంత్రం యాదవ యవత ఉట్టి కొట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యాదవ పెద్దలు, మహిళలు, యవత పాల్గొన్నారు.

దేవర కొలుపుల్లో పాల్గొని పూజలు చేసి నూతలపాటి పూర్ణచంద్రకు రూ.2.32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్








(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 4)

మండలంలోని పెదకొత్తపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన నూతలపాటి వారి దేవర కొలుపుల కార్యక్రమంలో పాల్గొని పూజ నిర్వహించిన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.2,32,176ల చెక్కును నూతలపాటి పూర్ణచంద్రకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, పోతినేని శ్రీనివాసరావు, మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రవితేజ లాకప్ డెత్ కేసులో రేణింగివరం ఎస్సై ను అరెస్టు చేయాలి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 4)

సెల్ ఫోన్ దొంగతనం చేశాడని అనుమానంతో చావగొట్టి శవాన్ని మాయం చేశారు హైకోర్టు ఆదేశాలతో శవం ఆచూకీ 5 రోజులు తర్వాత బంధువులకు అప్పజెప్పిన రేణింగివరం పోలీసులు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వద్ద జరిగిన ఆందోళనలో దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

సెల్ఫోన్ దొంగతనం చేశాడని ఆరోపణతో రేనంగవరం పోలీసులు బల్లి దివ్య తేజ అను ఎస్టి ఎరుకుల కులస్తుడిని ఇంటరాగేషన్ లో చంపి శవాన్ని మాయం చేసిన ఘటనలో రేలంగివరం ఎస్ఐ సురేష్ ను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలు రిమ్స్ వద్ద శవగారంలో ఉన్న బల్లి దివ్య తేజ శవాన్ని పరిశీలించారు. అనంతరం హతుడి బంధువులను విచారించారు. తధానంతరం మీడియాతో నీలం మాట్లాడుతూ బల్లి దివ్య తేజ, సాతుపాటి శశికాంత్ అనువారు నెల్లూరు జిల్లా కప్పరాలు తిప్ప అల్లిమడుగు సంఘానికి చెందిన ఎస్టీ ఏరుకుల కులస్తులన్నారు. ఆగస్టు నెల 29వ తేదీన రేలంగివరం పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్ దొంగతనం చేశారని ఆరోపణతో వీరిద్దరిని రేనంగిపురం పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారన్నారు. ఇందులో సాతుపాటి శశికాంత్ ను విచారణ జరిపి వదిలేసారన్నారు. కానీ పోలీస్ కస్టడీలో ఉన్న బల్లి దివ్య తేజ ను కోర్టులో హాజరు పరచలేదన్నారు. అలాగే శశికాంత్ లాగా ఇంటికి పంపించలేదన్నారు. దివ్య తేజ బంధువులు రేణంగివరం పోలీస్ స్టేషన్ కు వచ్చి విచారించుకున్నారన్నారు. తమ కస్టడీలో లేడని దివ్య తేజ గురించి మాకు తెలియదని రేణంగివరం పోలీసులు ఖాకీ కథ చెప్పారు. అంతట తమ బంధువు దివ్య తేజ రేణంగివరం పోలీసులు అదుపులోకి తీసుకొని తమకు చూపించడం లేదని చంపేసి ఉంటారు అనే అనుమానంతో హైకోర్టు లో హెవీఎస్ కార్పస్ పిటిషన్ వేశారు. నిన్న మూడవ తేదీ ఆ పిటిషన్ హైకోర్టులో విచారణకు రాగా అప్పుడు హుటాహుటిన రేనంగవరం పోలీసులు దివ్యతేజ చెల్లెలు శ్రీనిధి కి ఫోన్ చేసి డెడ్ బాడీ కనిపించింది. గుర్తుపట్టాలని జాగర్లమూడివారిపాలెం గ్రామంలో చప్ట దగ్గర ఉన్నదని చెప్పారు. హడావుడిగా దివ్య తేజ శవం దగ్గరకు వచ్చి పరిశీలించగా శవం కుళ్ళిపోయిన స్థితిలో ఉందన్నారు. దివ్య తేజ పోలీస్ స్టేషన్లో పోలీసులు కొట్టడం వలన చనిపోయాడని అంతట శవాన్ని మాయం చేసి జాగర్లమూడి వారి పాలెం చప్ట కింద అనాధ శవంలా పడవేశారన్నారు. పోలీసుల చుట్టూ తిరిగిన తమకు ఏ పాపం తెలియదని ఎప్పటిలాగానే పోలీస్ జవాబు అమాయకంగా చెప్పారు. అంతట దివ్య తేజ ఘటనపై హైకోర్టులో ఏవీఎస్ కార్పస్ పిటిషన్ వేయటంతోటి పోలీసులు ఉద్యోగాలు పోతాయని దివ్య తేజ శవం ఆచూకీ చెప్పారన్నారు. దివ్య తేజకు కంటిమీద, వీపు మీద, పొట్ట మీద, కాళ్లకు తాళ్లు కట్టి ఉన్నాయని శరీరం అంత రక్తంతో గడ్డకట్టుకొని ఉన్నదని నీలం నాగేంద్రరావు గమనించారు. కావున సెల్ఫోన్ దొంగలను కూడా చావగొట్టి శవాన్ని మాయం చేసి హైకోర్టు ఆదేశాలతో శవం ఆచూకీ చెప్పిన రేణంగివరం ఎస్సై సురేష్ ని వెంటనే సస్పెండ్ చేయాలని దళిత నేత నీలం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి కోలా జీవరత్నం దేవరపల్లి గోపి, ఎర్రమల శ్రీను తదితరులు ఉన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
05.09.26 శనివారం

ఏబీఎం స్కూల్ తెరుచుకుంటుందా

భద్రత పై నమ్మకం కుదిరేనా?
పాత సమస్యలు పరిష్కరించారా
భవనం సురక్షితమేనా?
అధికారులు నిద్రమత్తు వీడేనా....!





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 4)

మార్కాపురం పట్టణంలోని ఏబీఎం ఉన్నత పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో పాఠశాల భద్రత పై పట్టణంలో జోరుగా చర్చ సాగుతోంది. గతంలో పాఠశాలలో గుర్తించిన సమస్యలు ప్రస్తుతం పరిష్కరించారా? విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు భవనం పూర్తిగా సిద్ధంగా ఉందా? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి. 1943లో ప్రారంభమైన ఏబీఎం పాఠశాలకు మార్కాపురంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పాఠశాల తిరిగి ప్రారంభం కావడం విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు ఆనందం కలిగించే విషయమే. అయితే పాఠశాలలో చదివే విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2022లో పాఠశాల పై జరిగిన తనిఖీల్లో భవన పటిష్టత, అగ్నిమాపక భద్రత, పారిశుద్ధ్యం, తరగతి గదులు, ఫర్నిచర్, మరుగుదొడ్లకు సంబంధించి పలు లోపాలు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రికార్డుల్లో నమోదైంది. అప్పట్లో అవసరమైన తాజా ధ్రువీకరణ పత్రాలు సమర్పించలేదని, అగ్నిమాపక భద్రతా పరికరాలు కూడా లేవని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2022 డిసెంబర్ 21న పాఠశాలను మూసివేసి విద్యార్థులను ఇతర పాఠశాలలకు తరలించినట్లు రికార్డుల్లో ఉంది. ప్రస్తుతం పాఠశాలను తిరిగి ప్రారంభించాలంటే అప్పట్లో గుర్తించిన లోపాలన్నీ పూర్తిగా సరిచేశారా లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సి ఉంది. భవనం నిర్మాణపరంగా సురక్షితంగా ఉందా? అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేశారా? విద్యుత్ వ్యవస్థ సురక్షితంగా ఉందా? మరుగుదొడ్లు, తాగునీరు, తరగతి గదులు, ఫర్నిచర్ వంటి సదుపాయాలు విద్యార్థులకు సరిపడా ఉన్నాయా? అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. పాఠశాల పునఃప్రారంభానికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించడం మాత్రమే కాకుండా ఆయా పత్రాల్లో పేర్కొన్న ప్రమాణాలు వాస్తవంగా అమలులో ఉన్నాయా లేదా అన్నది కూడా అధికారులు నిర్ధారించాలి. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు సురక్షితంగా బయటకు వెళ్లేందుకు తగిన మార్గాలు ఉన్నాయా? మెట్లు, బాల్కనీలు, పై కప్పు, విద్యుత్ వైరింగ్ వంటి ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితులు ఏమైనా ఉన్నాయా? అన్నది పరిశీలించాల్సి ఉంది. పాఠశాల భవనంతో పాటు ప్రాంగణం, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులపైనా అధికారులు దృష్టి పెట్టాలి. విద్యార్థులు ప్రతిరోజూ వినియోగించే ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇదిలా ఉండగా పాఠశాల నిర్వహణ, కరస్పాండెంట్ వ్యవహారంపైనా గతంలో వివాదాలు ఉన్నట్లు కోర్టు రికార్డుల్లో నమోదైంది. ప్రస్తుతం పాఠశాలను ఎవరు నిర్వహిస్తున్నారు? విద్యాశాఖ రికార్డుల్లో కరస్పాండెంట్ ఎవరు? పునఃప్రారంభానికి సంబంధించిన నిర్ణయం ఏ ప్రాతిపదికన తీసుకుంటున్నారు? అనే విషయాల పై కూడా స్పష్టత ఎంతైనా అవసరం ఉంది. పాఠశాలను తిరిగి ప్రారంభించే ముందు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి భవనం, మౌలిక వసతుల భద్రతను నిర్ధారించాలి. గతంలో గుర్తించిన లోపాలు పరిష్కరించినట్లు నిర్ధారించిన తర్వాతే విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించాలని తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు కోరుతున్నారు. పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. మరి ఆ విధంగా అధికారులు అడుగులు వేస్తారో లేక హైకోర్టు ఉత్తర్వులను సైతం పక్కన పెట్టి పాఠశాలను ప్రారంభిస్తారో వేచి చూద్దాం....!



వైసీపీ నేతలు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 4)

వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఏమి తోచక వైసీపీ నాయకులు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ▶4లో

డాక్టర్ షేక్ వలి సాహెబ్‌కు ఘన నివాళి

మొదటి వర్ధంతి సందర్భంగా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

అన్నదానం నిర్వహించిన పాత్రికేయులు

ఆయన ఆశయాలను కొనసాగిస్తామని జర్నలిస్టుల సంకల్పం



150 మెడికల్ క్యాంపులు పెడదాం

వైద్యులందరూ కలిసి రావాలని కలెక్టర్ పిలుపు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 4)



ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా ఈనెలలో 150 మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. నగరంలోని వైద్యులందరూ కూడా వీటిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో నగరంలోని డాక్టర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు నగరం విస్తరిస్తున్న తీరు, భవిష్యత్తు అవసరాలను తీర్చేలా నగరాన్ని అభివృద్ధి చేసే విధానాన్ని వివరించారు. ఈ 150 ఏళ్ల వేడుకలలో ఈ దిశగా దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా వైద్యరంగానికి ప్రాధాన్యము ఇస్తున్నట్లు స్పష్టంగా చేశారు. వివిధ సేవలు అందిస్తున్న ఆస్పత్రులన్నీ ఒకేచోట ఉండేలా మెడికల్ హబ్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వైద్యులు కూడా ఒంగోలు నగర విశిష్ట వారసత్వాన్ని

4

జిల్లాలో లాక్ అప్ డేత్?

కాదు కాదు అంటున్న పోలీసులు

అదే నిజమంటున్న బాధితులు, దళిత సంఘాల నాయకులు

(షణ్ముఖ వెలుగు, జె పంగులూరు, సెప్టెంబర్ 4)

జిల్లాలో ఒక యువకుని మరణం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇది లాకప్ డెత్ కాదంటూ పోలీసు వర్గాలు స్టేట్మెంట్లు ఇస్తున్నప్పటికీ, ఇది కచ్చితంగా లాకప్ డెత్ అంటూ బాధితులు, దళిత సంఘాల నాయకులు వాదిస్తున్నారు. వివరాలలోకి వెళితే నెల్లూరు జిల్లా కావలి మండలం తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని ఎర్రబొమ్మలపాలెం గ్రామానికి చెందిన బల్లి దివ్యతేజ, సాతుపాటి శశికాంత్ అనే వ్యక్తుల పై పోలీసులు సెల్ ఫోన్ దొంగతనం నేరాన్ని ఆపాదించారు. ఈ కేసుకు సంబంధించి రేపు ఉదయం వరకు కులస్తుడైన దివ్య తేజను పోలీసులు చంపి, శవాన్ని మాయం చేశారని బాధితులు ఆరోపిస్తుండగా పోలీసులు మాత్రం దివ్యతేజ ఎవరో తమకు ఇప్పటివరకు తెలియదని, శశికాంత్ ఒక్కడినే అరెస్టు చేశామని, అతనిని కూడా బెయిల్ పై విడుదల చేశామని, సెల్‌ఫోన్ దొంగతనం కేసులో ఇంత కఠినంగా వ్యవహరించవద్దని పేర్కొంటున్నారు. అయితే వీఆర్వో ఇచ్చిన వివరాల మేరకు జాగర్లమూడి వారి పాలెం చప్టా వద్ద ఒక అనుమానిత వ్యక్తి శవం ఉందని, దానిని గుర్తించాలని బంధువులకు తామే ఫోన్ చేసి చెప్పామని పోలీసులు చెప్పుండగా, తాము హైకోర్టులో కేసు వేసినందు వలనే పోలీసులు శవాన్ని తీసుకువచ్చి చప్టా వద్ద వేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. దివ్య తేజను చంపిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఈ విధంగా ఉంటే పోలీసులు, బంధువులు, దళిత సంఘాల నేతల వాదనలు ఇలా ఉన్నాయి.



నా అన్నను పోలీసులే చంపారు

మృతుని సోదరి

మా అన్నయ్య దివ్యతేజను పోలీసులే చంపి శవాన్ని మాయం చేశారు. శనివారం రాత్రి అన్నం తిని బయటకు వెళ్లిన మా అన్నయ్య శశికాంత్‌తో వెళ్ళాడని తెలిసింది. ఆ తర్వాత జె పంగులూరు పరిధిలో వారిద్దరు చెరువు పక్క మిస్ అయ్యారని తెలిసింది. జాగర్లమూడివారిపాలెం హైవే పై ఉన్న ఒక షాపు నుండి మా అన్నయ్య శశికాంత్‌కి ఫోన్ చేశారని తెలిసింది. జాగర్లమూడివారిపాలెం బ్రిడ్జి కింద ఉంటానని చెప్పినట్లు తెలిసింది. కానీ వారిద్దరూ అక్కడ ▶4లో

4

ఆర్ఓ ప్లాంట్‌తో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

రూ.4 కోట్లతో కమ్యూనిటీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్

సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం

ప్లాంట్ల ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, కారంచేడు, సెప్టెంబర్ 4)

ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. కారంచేడులో సిఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లతో ఏర్పాటు చేసిన 3 కమ్యూనిటీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్, మాజీ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరరావు, దగ్గుబాటి హితేష్, ▶4లో

జిల్లాలో లాక్ అప్ డేత్?







కలవలేదు. శశికాంత్‌ను పోలీసులు పట్టుకున్నారని తెలిసింది. ఆ తర్వాత ఏం జరిగిందో మాకు తెలియదు. మా అన్నయ్య ఆచూకీ ఎవరు చెప్పటం లేదు. పోలీసులను అడిగితే మిస్సయిన చోటే వెతుక్కోమని పోలీసులు చెప్పారన్నారు. తాము మిస్సింగ్ కేసు కూడా నమోదు చేశామన్నారు. మా అన్నయ్య ముక్కు మొహం కూడా తెలీదని పోలీసులు చెప్పారు. పోలీసు నుండి కనీస స్పందన కూడా లేదు. అయితే ముందు రోజు శశికాంత్‌ను పోలీసులు బెయిల్ ఇచ్చి పంపించారు. మా అన్నయ్య వేసుకొని వచ్చిన బండి కూడా పోలీస్ స్టేషన్ లోనే ఉంది. పోలీసుల దగ్గరే మా అన్నయ్య ఉన్నాడని భావించి బతిమిలాడిన చెప్పటం లేదు. శశికాంత్‌ని అడిగిన సమాధానం చెప్పడం లేదు. తర్వాత జె పంగులూరు వచ్చి ఎస్ఐని బతిమిలాడేము. ఎంత అడిగినా చెప్పలేదు. కంగారు కంగారుగా ఎస్ఐ ఉన్నారు. ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకుని రెండు రోజుల తర్వాత రమ్మని చెప్పారు. రెండు రోజులు తర్వాత వచ్చిన పోలీసులు నవ్వుకుంటూ సరిగా సమాధానం చెప్పలేదు. దీంతో మేము గురువారం హైకోర్టులో పిటిషన్ వేసి తిరిగి వస్తుండగా పోలీసుల నుండి మాకు ఫోన్ వచ్చిందని, జాగర్లమూడివారిపాలెం చప్ట కింద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని, వచ్చి గుర్తించాలని చెప్పడం జరిగింది. మేము వెళ్లి పరిశీలించగా కుళ్లిపోయిన వాసన వస్తుంది. మా అన్నయ్య శవం ఉంది. పోలీసులే చంపి మేము హైకోర్టుకు వెళ్లామని తెలిసి, బాడీని చప్ట వద్ద పడేశారని, వెంటనే పోలీసుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

దివ్యతేజ ఎవరో కూడా మాకు తెలియదు

దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ

గత నె 28,29 తేదీలలో పోలీసు యంత్రాంగం అంత ముఖ్యమంత్రి బందోబస్తులో ఉన్నాము. ఇదే సమయంలో 29వ తేదీ రాత్రి ఒక కానిస్టేబుల్, ఒక హోంగార్డ్ జే పంగులూరు మండల పరిధిలో నైట్ బీట్ తిరుగుతూ ఉండగా, దూరంగా ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు వెంబడించినప్పటికీ దొరకలేదు. దీంతో అనుమానం వ్యక్తం చేస్తూ హైవేపై ఉన్న హోటల్ వద్దకు విచ్చేసి, హోటల్ యజమానితో అనుమానంగా ఉన్న ఇద్దరు వస్తే తమకు తెలియజేయాలని చెప్పారు. ఆ తర్వాత అక్కడ నుంచి వెళ్ళిపోగా దివ్య తేజ హోటల్ వద్దకు వచ్చి, శశికాంత్‌కు ఫోన్ చేసే సమయంలో హోటల్ యజమాని పోలీసులకు ఫోన్ చేశారు. తాము వచ్చే వరకు దివ్యతేజను ఆపాలని చెప్పినప్పటికీ, అది తన వల్ల అయ్యే పని కాదని హోటల్ యజమాని పేర్కొన్నారు. పోలీసులు వచ్చే సమయానికి దివ్యతేజ అక్కడి నుంచి తప్పించుకున్నాడు. హోటల్ యజమానిని వివరాలు అడగ్గా జాగర్లమూడివారిపాలెం చప్ట వద్ద కలుసుకోనున్నట్లు తెలిపారు. అయితే అక్కడికి పోలీసులు వెళ్లి శశికాంత్‌ను అదుపులోకి తీసుకోగా దివ్యతేజ కనిపించలేదు. శశికాంత్ పై కూడా కేసు నమోదు చేసి ఇంటికి పంపించాము. దివ్య తేజ బంధువులు వచ్చి మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మేము ఫోటోలు వివరాలు అడిగి తీసుకున్నాము. తర్వాత రోజు వీఆర్వో చెప్పిన వివరాల మేరకు జాగర్లమూడివారిపాలెం చప్ట వద్ద ఉన్న శవాన్ని గుర్తుపట్టేందుకు దివ్య తేజ బంధువులకు ఫోన్ చేశాము. బంధువులు వచ్చి శవాన్ని గుర్తించారు. పోలీసులు లాకప్ డెత్ అనేది కేవలం ఆరోపణ మాత్రమే అని డిఎస్పీ స్పష్టం చేశారు.

మైదుకూరులో దౌర్జన్యం
దంపతులపై రాళ్లదాడి
-రూ. 20 వేల ఆస్తి నష్టం

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 4)

పాత కక్షలను మనసులో పెట్టుకుని ఇద్దరు వ్యక్తులు దంపతులపై బూతులతో విరుచుకుపడటమే కాకుండా ఇంటిపైకి రాళ్ళు విసిరి భయాందోళనకు గురిచేసిన సంఘటన మైదుకూరు టౌన్ విలియమ్స్ నగర్‌లో చోటుచేసుకుంది. బాధితురాలు ధార విజయమ్మ తెలిపిన వివరాల ప్రకారం రెండు నెలల క్రితం ఇంటిముందు కుక్కను ఉచ్చ పోయించే విషయమై స్థానిక నివాసి తలారి ప్రవీణ్‌తో వివాదం జరిగింది. నాటి నుండి కోపం పెంచుకున్న ప్రవీణ్, ఈ నెల 3వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతంలో హేమంత్ అనే మరో వ్యక్తితో కలసి విజయమ్మ దంపతులపైకి బీరు సీసా ముక్కలు, రాళ్ళు విసిరారు. అడ్డుకోబోయిన పొరుగువారిపైకి కూడా రాళ్ళు విసిరి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దాడిలో ఇంటి తలుపులు, మంచాలు విరిగిపోయి సుమారు రూ. 20,000 ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణభయంతో రాత్రంతా ఇంట్లోనే గడిపిన బాధితులు శుక్రవారం మైదుకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రవీణ్, హేమంత్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

అదనపు కట్న వేధింపులపై
మైదుకూరు పోలీసులకు ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 4)

అదనపు కట్నం కోసం వేధిస్తూ, మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్యాపిల్లలను నిర్లక్ష్యం చేసిన భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలి తరుపున సి రమణారెడ్డి మైదుకూరు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జంగంపల్లెకు చెందిన నానుబాల అపర్ణకు మైదుకూరుకు చెందిన చొక్కం రాజశేఖర్‌తో 2022లో వివాహమై, 4 ఏళ్ల కుమార్తె ఉంది. పెళ్లిలో 20 తులాలు బంగారం, రూ.1 లక్ష కట్నం ఇచ్చినా భర్త రాజశేఖర్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని రూ.2 లక్షలు అదనపు కట్నం తెమ్మంటూ అత్త నారాయణమ్మ, ఆడపడుచులు శ్వేత, వెంకటనీతు, శంకర్‌లతో కలసి గర్భవతి అని చూడకుండా కొట్టి వేధించారు. గడిచిన రెండేళ్లుగా భార్యాపిల్లలను పట్టించుకోకపోవడంతో, బాధితురాలికి న్యాయం చేయాలని సి రమణారెడ్డి పోలీసులను కోరారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న
ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, సెప్టెంబర్ 4)

మండలంలోని మెడపి గ్రామ మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచుపాటి ఆంజనేయులు కుమారుని వివాహ వేడుకల్లో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో ఆయన వెంట మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంత ప్రజలు పండుగ చేసుకుంటున్నారన్నారు. కానీ వైసీపీ నాయకులు ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని, చివరకు తెలంగాణ నాయకులతో కుమ్మక్కై ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. గతంలో రాయలసీమకు నీటి విడుదల చేసినప్పుడు తాము ఎంతో సంతోషించామని, అందుకు కారణం ఆ ప్రాంతం కూడా వెనుకబడి ఉండటమేనన్నారు. కానీ దేశంలో అత్యంత వెనుకబడిన మార్కాపురం జిల్లా త్రాగునీటి కొరకు ముందు చూపుతో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నారన్నారు. దీంతో 23 లక్షల మంది గొంతు తడి ఆరుతుందని తెలిపారు. ఇది గమనించకుండా దీని పై కూడా వైసిపి నాయకులు రాజకీయం చేస్తున్నారన్నారు. ఇకనైనా ఈ ప్రాంత ప్రజలు ఎవరు అభివృద్ధి చేస్తున్నారో గమనించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన క్యాబినెట్ కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం 20.20 ఎకరాలను కేటాయించిందన్నారు. త్వరలోనే కలెక్టరేట్ ని కూడా నిర్మిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న విమర్శల పై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలుసని, అభివృద్ధి, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు స్వయంగా గమనిస్తున్నారన్నారు. కేవలం రాజకీయ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. మార్కాపురం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే కందుల తెలిపారు. ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వెలిగొండ ప్రాజెక్టు పూర్తితో మార్కాపురం ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే నియోజకవర్గ లోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచా రాన్ని ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పనిచేయా లని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు అందేలా సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో మార్కాపురం ఎఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున, తాళ్ళపల్లి సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఓ ప్లాంట్‌తో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం





ఆర్డీవో నరసింహారావులతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ కారంచేడు ప్రజల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కమ్యూనిటీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సామాజిక బాధ్యత కింద ఓఎన్జిసి, సీఏస్ఆర్ నిధులను సమీకరించి రూ.4 కోట్లతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి చూపిన చొరవ గొప్ప విషయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతోనే పట్టిసీమ జలాలు అందుబాటులోకి వచ్చాయని, వాటిని ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఏలూరి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు జలజీవన్ మిషన్ కింద రూ.4 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పథకాలతో పాటు సీఏస్ఆర్ నిధులను సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన తాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మంచినీటికి శాశ్వత పరిష్కారం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వాటర్ గ్రిడ్ పథకం తీసుకురావాలని శ్రమిస్తున్నారని, ప్రస్తుతం నరసరావుపేట వరకు నాగార్జునసాగర్ నీటితో పైప్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా శాస్వతంగా స్వచ్ఛమైన నీరు అందించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

డాక్టర్ షేక్ వలి సాహెబ్‌కు ఘన నివాళి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టెంబర్ 4)

సీనియర్ పాత్రికేయుడు, పేదల పక్షపాతి, జనహృదయనేత దివంగత డాక్టర్ షేక్ వలి సాహెబ్ తొలి వర్ధంతిని యర్రగొండపాలెంలో శనివారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పట్టణంలోని అన్న క్యాంటిన్ వద్ద జరిగిన కార్యక్రమంలో వలి సాహెబ్ సేవలను స్మరించుకున్న అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ఆయన లక్ష్యం : ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి, తన కలం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పఠాన్ రసూల్ ఖాన్ కొనియాడారు. పాత్రికేయ రంగంలో ఎన్నో సంవత్సరాలు విశిష్ట సేవలు అందించిన డాక్టర్ వలి సాహెబ్‌ను యువ జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు అండగా నిలిచిన వ్యక్తి డాక్టర్ షేక్ వలి సాహెబ్ అని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి యేసేబు అన్నారు.పత్రికా నైతిక విలువలపై ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు అవగాహన కల్పించేవారని గుర్తు చేసుకున్నారు. వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగత సమస్యలు ఎదురైన సందర్భాల్లోనూ జర్నలిస్టులకు అండగా నిలిచారని తెలిపారు. ▶4లో అలాగే తమ సమస్యల పరిష్కారం కోసం ఆశ్రయించిన పేద ప్రజలకు కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా కృషి చేసేవారని పేర్కొన్నారు. డాక్టర్ షేక్ వలి సాహెబ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాత్రికేయులుగా తమ వంత బాధ్యతను నిర్వర్తిస్తామని జర్నలిస్టులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు షేక్ బాజీ, షేక్ రవూఫ్, షేక్ నాసర్‌వలి, కంచి బాల సుబ్రహ్మణ్యం, సిద్దేల నాగేష్, మారపాకుల చిన్న ఆంజనేయులు, ముండ్ల దయాకర్, భూమని వెంకటేశం, షేక్ అజార్, షేక్ రియాజ్, షేక్ వసిక్, షేక్ ఇర్ఫాన్, నోమన్, కరిముల్లా, అరాఫత్, తదితరులు పాల్గొన్నారు.

150 మెడికల్ క్యాంపులు పెడదాం

మార్కా పురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలోని జవహర్ నగర్ తెలుగుదేశం పార్టీ ముందుకుతీసుకువెళ్ళడంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సేవలను విస్తృతం చేయాలని, మెడికల్ క్యాంపుల నిర్వహణకు సహకరించాలని కోరారు. ప్రముఖ వైద్యులు, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ నగర అభివృద్ధిలో, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు కూడా తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని ఈ సందర్భంగా ప్రకటించారు. వైద్యులు మాట్లాడుతూ మెడికల్ హబ్ ప్రతిపాదనను స్వాగతించారు. మెడికల్ క్యాంపుల నిర్వహణలోనూ సహకరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఐఎంఏ అధ్యక్షులు నాగయ్య నాయుడు, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు అధిక పని దినాలు కల్పించండి

కొడవలవారిపాలెంలో కూలీలతో మాట్లాడిన ఎమ్మెల్యే ఏలూరి
అధిక పని దినాలు కల్పించాలని ఎమ్మెల్యేని కోరిన కూలీలు
ద్వామా పిడితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, కారంచేడు, సెప్టెంబర్ 4)

ఉపాధి హామీ పథకం కింద అధిక పని దినాలు కల్పించాలని కూలీలు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కోరారు. శుక్రవారం ఉదయం సంతరావూరు పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్యే ఏలూరి మార్గమధ్యంలో కొడవలవారిపాలెం శివారులో ఎమ్మెల్యే.. ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పని దినాలు తక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని కూలీలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి డ్వామా పీడీ విజయలక్ష్మితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కూలీలకు అవసరమైన మేరకు అధిక పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనాథ విద్యార్థినికి రూ.10,000 ఆర్థిక సాయం అందించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

తల్లిదండ్రులను కోల్పోయి, ఇప్పుడు తనను సాకిన నాయనమ్మను కూడా కోల్పోయి అనాథగా మిగిలిన డిగ్రీ విద్యార్థిని 'చింతల మహిమ'కు సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణ ఆర్థిక అండగా నిలిచింది. నాయనమ్మ అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ చిన్నారి దీనావస్థపై సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణమే స్పందించింది. దాతల సహకారంతో అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ గారి చేతుల మీదుగా బాధిత విద్యార్థినికి అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో జనసేవ శ్రీనివాసరావు పాల్గొని, ఆ చిన్నారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో తక్షణమే స్పందించి సాయం అందించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ను పలువురు అభినందించారు.

శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా నగరోత్సవం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

శ్రీ కృష్ణాష్టమి పర్వదిన సందర్భంగా శ్రీకృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒంగోలులోని గోపాల్ నగరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి వద్ద నుండి మరాఠీ పాలెం అంకమ్మ పాలెం మీదుగా శ్రీకృష్ణుని రుక్మిణి ఉత్సవమూర్తులతో 50 గోపులతో శ్రీకృష్ణుని నగరోత్సవం నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి శ్రీకృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాము అని అలాగే బొమ్మరిల్లు లోని అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు, కేక్ కటింగ్ ఉంటుందని, మహిళలకు ముగ్గులు పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు, గెలుపొందిన విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తున్నామని, విద్యార్థులకు ఫ్యాట్స్ జామెంట్రీ బాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అడక స్వాములు, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ద్రావిల దేశం కృష్ణారావు,దాచేపల్లి విజయ్, కార్యనిర్వహకులు కుట్టు బోయిన కోటి యాదవ్, తుమ్ముకూరి హనుమంతరావు యాదవ్, నరాల కృష్ణ యాదవ్, కుట్టుబోయిన సురేష్ యాదవ్, కుట్టు బోయిన వెంకటసుబ్బయ్య యాదవ్ (చిన్న), చింతం కోటయ్య యాదవ్, రావులపల్లి శ్రీధర్ యాదవ్, రేగలగడ్డ, చల్ల హరి, తదితరులు పాల్గొన్నారు.





వనిపెంట బీసీ గురుకులంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 4)

మండలంలోని వనిపెంట బీసీ గురుకుల పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలో అలరించి, పాఠశాల ప్రాంగణమంతా సందడిగా మార్చారు. చిన్నారుల కృష్ణ, గోపిక వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులకు శ్రీకృష్ణుని జన్మవృత్తాంతం, ఆయన జీవితంలోని విశిష్ట ఘట్టాలు, వాటి వెనుక ఉన్న ఆధ్యాత్మిక సందేశం గురించి అవగాహన కల్పించారు. శ్రీకృష్ణుడు బోధించిన ధర్మమార్గం, సత్యం, న్యాయం, మానవతా విలువలను విద్యార్థినులు తెలుసుకున్నారు. దుష్ట శిక్షణ–శిష్ట రక్షణ అనే శ్రీకృష్ణుని సందేశాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థినులు ప్రదర్శించిన అందమైన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కృష్ణుడి వేషధారణలో విద్యార్థినులు చేసిన నృత్యాలు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలపై అవగాహన పెంపొందించడంతో పాటు, శ్రీకృష్ణుని బోధనలను జీవితంలో ఆచరించాలనే స్ఫూర్తి కలిగింది.







ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

అన్ని చెరువులను సాగర్ నీటితో నింపాలి
తాగునీటికి నాలుగు నెలల నిల్వలు ఉండాలి
నీటి వృథాను అరికట్టాలి
మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 4)

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి భవిష్యత్‌లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్పీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. అందుబాటులో ఉన్న సాగర్ జలాలను సమర్థంగా వినియోగించుకుని నియోజకవర్గంలోని అన్ని చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని సూచించారు. నోటిఫైడ్, అన్‌నోటిఫైడ్ చెరువులతో పాటు నీటి గుంటలను కూడా నింపి భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం నాలుగు నెలలకు సరిపడా తాగునీటి నిల్వలు ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

నీటి వృథాకు అడ్డుకట్ట

చెరువులు, కాలువల్లో నిల్వ ఉన్న నీరు వృథా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. సాగర్ నుంచి విడుదలవుతున్న నీటిని దుర్వినియోగం చేయకుండా, అక్రమంగా తరలించకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో నీటిని పంపింగ్ చేసి చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కాలువలపై సమీక్ష

అద్దంకి బ్రాంచ్ కెనాల్, మెయిన్ కెనాల్, దర్శి బ్రాంచ్ కెనాల్, ఒంగోలు బ్రాంచ్ కెనాల్‌లకు విడుదలవుతున్న నీటి వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట నీటి విడుదలను పెంచి, కాలువల ద్వారా వచ్చే నీటిని సమర్థంగా వినియోగించి చెరువులను నింపాలని సూచించారు. ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సిబ్బంది, యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సంరక్షిస్తూ భవిష్యత్ అవసరాలకు నీటి నిల్వలు పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో ఎన్ఎస్పీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 4)

గొల్లపోతు ఏడుకొండలు (లేట్), వెంకటేశ్వరమ్మల కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుకకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు నేలటూరి ఆదాము, మాజీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, పోలుబోయిన శ్రీను, చెంచురామిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కష్టకాలంలో 'ఏలూరి' భరోసా

ఏడు కుటుంబాలకు రూ.11.49 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులు అందించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 4)

అనారోగ్యం, ప్రమాదాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఏడు కుటుంబాలకు రూ.11,49,453 విలువైన ఎల్ఓసీలు మంజూరు చేయించి వైద్య ఖర్చులకు ఆర్థిక భరోసా కల్పించారు. మంజూరైన సాయానికి సంబంధించిన చెక్కులను శుక్రవారం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. యద్దనపూడి మండలం పోలూరుకు చెందిన షేక్ నజీర్‌హసన్ (21) వెన్నుపూస కింది భాగంలో ఇన్‌ఫెక్షన్‌తో తీవ్ర రక్తస్రావానికి గురయ్యారు. చీరాలలోని మాణిక్యమ్మ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించగా వెంటనే స్పందించి రూ.64,420 ఎల్ఓసీ మంజూరు చేయించారు. కారంచేడు మండలం ఆదిపూడికి చెందిన షేక్ సిలార్‌బీ ఇంట్లో ప్రమాదవశాత్తు జారిపడి కుడికాలి తొడ భాగంలో ఎముక విరిగింది. గుంటూరులోని శ్రీ బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు శస్త్రచికిత్స కోసం రూ.1,71,542 ఎల్ఓసీ మంజూరైంది. ఇంకొల్లు మండలం నాగండ్లకు చెందిన గాడిపర్తి నాగార్జునరావు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై పక్షవాతంతో ఎడమవైపు అవయవాల కదలిక కోల్పోయారు. ఒంగోలులోని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు రూ.86,358 ఎల్ఓసీ అందించారు. మార్టూరు మండలం ద్రోణాదులకు చెందిన చెన్నుబోయిన బాపమ్మ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. గుంటూరులోని శ్రీ సాయి సత్య ఆసుపత్రిలో చికిత్స కోసం రూ.1,51,633 ఎల్ఓసీ మంజూరైంది. అదే గ్రామానికి చెందిన మల్లెల వెంకాయమ్మ వెన్నుపూస సమస్యతో చికిత్స పొందుతుండగా రూ.90,772 ఎల్ఓసీ అందించారు. డోర్నాలకు చెందిన లక్కిరెడ్డి పావని గర్భధారణ అనంతరం గుండె వేగంగా కొట్టుకోవడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. గుంటూరులోని మణిపాల్ ఆసుపత్రిలో ఏక్మో చికిత్స అవసరమని వైద్యులు సూచించారు. ఆమె వైద్యానికి రూ.5,08,319 ఎల్ఓసీ మంజూరు చేశారు. యద్దనపూడికి చెందిన ఉప్పుతోళ్ల సవరయ్య ఆటో ప్రమాదంలో వెన్నుపూస కింది భాగంలో ఎముక విరిగి గాయపడ్డారు. చిలకలూరిపేటలోని ఆర్కే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు రూ.76,409 ఎల్ఓసీ అందించారు.



ఆపదలో అండగా ప్రభుత్వం

వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు తెలిపారు. అత్యవసర వైద్యం అవసరమైన వారికి సకాలంలో సీఎంఆర్ఎఫ్ సాయం అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

మైదుకూరు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 4)

స్థానిక మైదుకూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఉదయాన్నే ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, శోభాయమానమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని బాలకృష్ణుని దర్శించుకుని తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. పూజల అనంతరం ప్రాంగణంలో నిర్వహించిన సంప్రదాయ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి ప్రత్యేక ఆకర్షణ అయిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. యువకులు, చిన్నారులు పోటీపడి ఉట్టి కొట్టేందుకు చేసిన ప్రయత్నాలు, ఆ సమయంలో భక్తుల కేరింతలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. మహిళలు, సాంస్కృతిక బృందాలు ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తిపాటల స్వరాలకు అనుగుణంగా వేసిన అడుగులు భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తాయి. శ్రీకృష్ణుని లీలలను స్మరిస్తూ సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన 'మజ్జిగ చిలకడం' కార్యక్రమం వేడుకల్లో ప్రత్యేక శోభను సంతరించుకుంది. కార్యక్రమం ముగింపుగా బాలకృష్ణునికి ధూపదీప నైవేద్యాలతో అత్యంత వైభవంగా 'మహా మంగళహారతి' సమర్పించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను విచ్చేసిన భక్తజన సమూహానికి విస్తృతంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బళ్లాని సునంద, ప్రముఖ నాయకులు కోట అశోక్ కుమార్, దరిశ శ్రీనివాసులు, నూకల సత్యనారాయణ, మల్లెమల పుల్లయ్య, యల్లనూరు స్వాతి, శికాకొల్లు మయూరి, బచ్చు దేవిలతో పాటు కమిటీ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో అమ్మవారి శాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పలువురు కొనియాడారు.


ఘనంగా ఐఏఎస్ అధికారి వెంకటమురళి కుటుంబంలో వివాహ వేడుక

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 4)

బాపట్ల జిల్లా పూర్వపు కలెక్టర్, ప్రస్తుతం అదనపు సీసీఎల్ఏ అధికారిగా పనిచేస్తున్న జె వెంకటమురళి కుటుంబంలో వివాహ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. విజయవాడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారులు హాజరై సందడి చేశారు. బాపట్ల జిల్లా నుంచి పలువురు అధికారులు కూడా వివాహ వేడుకకు హాజరై జె వెంకటమురళిని, కుటుంబ సభ్యులను కలిసి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.









నిర్వాసితుల సమస్యలు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం

ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 4)

వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే నిర్వాసితులకు అండగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ హెచ్చరించారు. మండలంలోని తోకపల్లి గ్రామంలో నివసిస్తున్న వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులను ఎమ్మెల్యే స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న తాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పై వెంటనే అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్వాసితులకు సంబంధించిన పట్టాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి త్వరితగతిన అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పునరావాస ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్వాసితులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా పెద్దారవీడు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వాసితులకు అండగా నిలుస్తూ భోజన సదుపాయాలు కల్పించడం, మంచినీటి సరఫరా, ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం, కూరగాయలు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నిర్వాసితులకు ఎలాంటి సమస్య ఎదురైనా ఎర్రగొండపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని, తమ వంతుగా అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే తాటిపర్తి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







భాష్యం రామకృష్ణకు చిరు సత్కారం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 4)

భాష్యం విద్యాసంస్థల అధినేత, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ శుక్రవారం కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రామకృష్ణకి సాదర స్వాగతం పలకడంతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఇతర నాయకులను ఎంపీకి నాగేశ్వరరావు పరిచయం చేశారు. వందల కోట్ల రూపాయలతో కందుకూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా రామకృష్ణ వివరించారు.







కరేడు గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 4)

శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో శుక్రవారం శ్రీకృష్ణ దేవాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడున్న భక్తులకు ఎమ్మెల్యే కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

కొండయ్యను పరామర్శించిన నేతలు



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టెంబర్ 4)

పొదిలి తాలూకా సీనియర్ జర్నలిస్ట్, కొనకనమిట్ల వార్త రిపోర్టర్ గా పనిచేస్తున్న పిల్లి కొండయ్య గత నెల రోజుల నుండి కామెర్ల వ్యాధితో బాధపడుతూ ఒంగోలు లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో గాల్ బ్లాడర్ సర్జరీ చేయించుకొని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, పొదిలి తాలూకా పెన్షనర్స్ అధ్యక్షులు ఏ బాదుల్లా, కార్యదర్శి షేక్ మదార్ వలి, పొదిలి మండల యుటిఎఫ్ నాయకులు గోనే శ్రీనివాసులు, కొనకనమిట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ కడెం ఆంజనేయులు, కొనకనమిట్ల ప్రజాశక్తి రిపోర్టర్ పిల్లి బాలనరసయ్యలు పరామర్శించి పిల్లి కొండయ్యకు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 4)

జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ రోగులను పరిశీలించి, అనంతరం ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకు, అలాగే వీటితో పాటు ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన మరియు ఎలాంటి దుష్ప్రభావాలు లేని ఉచిత ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. అనంతరం టీచర్స్ డే సందర్భంగా బాపట్ల జిల్లాలోని టీచర్స్ అందరికీ , ప్రత్యేకించి తనకు విద్య నేర్పి తనను వైద్యునిగా మార్చిన పాఠశాల, కాలేజ్ మరియు విశ్వవిద్యాలయ గురువులందరికి హృదయపూర్వక టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు, మరియు సిబ్బంది నవనీతం, రాజేష్, సిఫోరా, లావణ్య, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత
సంతరావూరులో వైభవంగా శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 4)

ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత సిద్ధిస్తాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం చిన్నగంజాం మండలం సంతరావూరులోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శుక్రవారం వైభవంగా భూమిపూజ నిర్వహించారు. పవిత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ భూమిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పునర్నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పూర్తికావాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. తరతరాలుగా గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం

ఆలయ పునర్నిర్మాణ భూమిపూజ
రూ.1.05 కోట్ల సీఎజీఎఫ్ నిధులు మంజూరు
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



ఆనందదాయకమన్నారు. దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణకు ప్రభుత్వం, దాతల సహకారంతో అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సీజీఎఫ్ నిధుల నుంచి రూ. 1.05 కోట్లు మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతోషం వ్యక్తం చేశారు. భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం నాణ్యతతో, వైభవంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ పునర్నిర్మాణంతో సంతరావూరు గ్రామానికి మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతుందని, భవిష్యత్తులో ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో ఈ పవిత్ర కార్యం విజయవంతంగా పూర్తవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.







గురుపూజ దినోత్సవ శుభాకాంక్షలు ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త, ఉపాధ్యాయ వృత్తికే గౌరవం తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకార్థం ఆయన జయంతి రోజునే దేశంలో గురుపూజోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం ప్రజలందరు జరుపుకుంటారు. నలంద, తక్షశిల, పుష్పగిరి లాంటి విశ్వవిద్యాలయాల ద్వారా ప్రపంచానికి జ్ఞానాన్ని అందించడంలో భారతీయ గురువులు పూర్వం చేసిన మరియు నేడు చేస్తున్న కృషి ఎనలేనిది. ప్రపంచంలో ఎన్ని వేల వృత్తులు వున్నా ఆ వృత్తి దారులందరిని తయారుచేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి. మన పిల్లలకు విద్య, వివేకం, విలువలు నేర్పి వారిని ఆదర్శ విద్యార్థులు గాను, ఉత్తమ పౌరులుగాను తీర్చిదిద్దవలసిందిగా ఉపాధ్యాయులను కోరుచూ మనం గురుపూజోత్సవాన్ని ఆనందంగా జరుపుకొని, వారికి వందనాలు అర్పించి, గౌరవించాలని కోరుచూ జిల్లా ప్రజలకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి సమస్యకు పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి హామీ



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 4)

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) కార్యాలయంతో పాటు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వ్యక్తిగత, సామాజిక, రహదారులు, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, వైద్యం తదితర అంశాలకు సంబంధించి అర్జీలు అందజేశారు. ప్రజలు చెప్పిన సమస్యలను ఏలూరి సాంబశివరావు ఓపికగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు.

సీనియర్ జర్నలిస్టు కొండయ్యను పరామర్శించిన ఎస్ఐ శ్రీకాంత్



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టెంబర్ 4)

మండల ఎస్ఐ బి శ్రీకాంత్ సీనియర్ పాత్రికేయులు పి వి కొండయ్యను శుక్రవారం ఆయన నివాసంలో పరామర్శించారు. కామెర్ల వ్యాధితో బాధపడుతూ ఇటీవల బాల్ బ్లాస్టర్ శాస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ వార్త రిపోర్టర్ పీవీ కొండయ్యను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ బండి మురళీకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు
వరలక్ష్మి వ్రతంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి, గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపూజ నిర్వహించడంతోపాటు శ్రీవారికి 21 రకాల ప్రసాదాలను నివేదన చేశారు. ఏడుగురు యాదవ రాజులను సన్నిధి గొల్లలు నరసింహారావు , శ్రీనివాసరావు, చావలి రాజేష్, ఆంజనేయులు, జడ హర్షిల్,శ్యాం కుమార్ , రాజా ధన వర్మలను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు ఘనంగా సన్మానించారు.

శుభములిమ్ము వరలక్ష్మి

శ్రావణ మాసం చివరి శుక్ర వారాన్ని పురస్కరించుకుని శ్రీ గిరి దేవస్థానంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన (వరలక్ష్మి వ్రతం) కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులే ఉచితంగా సమకూర్చారు. శ్రీగిరి దేవస్థానం వేద పండితులు భాను ప్రకాష్ శర్మ మహిళల చేత వరలక్ష్మి వ్రతం నిర్వహింప చేశారు . సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలకు మహాలక్ష్మి అమ్మవారి రూపులను, ప్రసాదాలను అందజేశారు. వరలక్ష్మి మాత తమకు ఆయురారోగ్య, ఐశ్వర్య, భాగ్యాలను, ముత్తయిదుతనాన్ని అనుగ్రహించాలని మహిళలు అమ్మవారిని ప్రార్థించారు.







వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 4)

కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. కృష్ణభగవాన్ కు వేదపండితులు పంచామృత అభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. భక్తులు 108 రకాల ప్రసాదాలు స్వామి వారికి నివేదించారు. చిన్నారులు శ్రీ కృష్ణ,గోపికలు వేషధారణలు అలరించాయి. మహిళలు విష్ణు సహస్రనామ స్తోత్రం పాటించారు.అర్చకులు మణి కంఠస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులు రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, ఉపాధ్యక్షులు వీసి రామశాస్త్రి, సింగరాజు మాలకొండేశ్వరరావు, ఏసీ చెంచులు, కమిటీ సభ్యులు బుసిరెడ్డి నాగేశ్వరరెడ్డి, మల్లికార్జునరావు, గంగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శాంతి కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 4)

మండలంలోని మాదిరెడ్డిపాలెం గ్రామం నందు శ్రీ సీతారామచంద్రస్వామి వారి శిలాధ్వజ ప్రతిష్ఠ, శ్రీవీరాంజనేయస్వామి వారి శిలాధ్వజ ప్రతిష్ఠ , శిఖర కలశ,రంగనాయకస్వామి వారి శిలాధ్వజ ప్రతిష్ఠ, శాంతి కళ్యాణ మహోత్సవంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు గుంటూరు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు మీగడ చిన్న ఓబులరెడ్డి, 12వ వార్డు అధ్యక్షులు బోనం బ్రహ్మారెడ్డి, బోనం వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ఆనికల ఈశ్వర్‌రెడ్డి, పెమ్మని రమేష్ యాదవ్ బ్రదర్స్, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ నారాయణరెడ్డి, గుంటూరు రమణారెడ్డి, గుంటూరు శ్రీనివాసరెడ్డి (ఎర్ర శీను), బోనం మోహన్‌రెడ్డి, దుగ్గిరెడ్డి యల్లారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పరిపాలన అందించడం ప్రభుత్వ లక్ష్యం
జిల్లా కలెక్టర్ పి రాజా బాబు



(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, సెప్టెంబర్ 4)
గుడ్లూరు మండలం చిమిడిపాలెంలో ఏర్పాటుచేసిన పల్లె నిద్ర కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజా బాబు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత చిమిడి పాలెం సచివాలయం వద్ద ఉన్న న్యూ కాలనీ సంబంధించి డ్రింకింగ్ వాటర్ ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటకాలువ , మంచినీటిని పరిశీలించి తగిన పరీక్షలు నిర్వహించి టీడీఎస్, సెలినిటీని గుర్తించారు. ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించడం తడి చెత్త పొడి చెత్త నుండి విధిగా సేకరిస్తున్నారా తదితర విషయాలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్వచ్ఛ రథంద్వారా వాస్తు మార్పిడి జరుగుతున్నదా వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విజీ రాంజీ పనులను సిబ్బంది కి తగు సూచన సలహాలు అందజేశారు. ఉపాధి కూలీ ఎన్ని రోజులు పని దినాలు కల్పిస్తున్నారు తదితర విషయాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోశాలను సందర్శించి వాటికి ఆహారాన్ని అందించడంతోపాటు లేగదూడలకు డి వార్మింగ్ చేయించడం జరిగింది. అనంతరం



స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఎలికెరు కాలువను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలు వద్దకు తీసుకురావడం ముఖ్య ఉద్దేశంతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామస్తులు సూచించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. వంతెన నిర్మాణం కోరినందున వంతెన నిర్మాణానికి ముశీదస్తుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం జరుగుతుందని శాశ్వత ప్రాతిపదికన బ్రిడ్జ్ ఏర్పాటు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నీటి సమస్యను అధిగమించే విధంగా న్యూ కాలనీలో పైపు ద్వారా నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అదేవిధంగా మురుగు నీరు చేరకుండా సోక్ పిట్లు ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పర్యటించి పిల్లలకు, బాలింతలు గర్భిణీలకు అందిస్తున్న పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ లో ఎప్పటినుంచో సుమారుగా 60 సంవత్సరాలు పైనుంచి జీవిస్తున్న వారికి శాశ్వత పట్టాలు అందే విధంగా ప్రభుత్వాన్ని సంప్రదించి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిమిడిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న అదనపు గదులు పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెరువు అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. ప్రజల వద్దకే పరిపాలన అందించడం ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో పలు సమస్యలు అధికారులు దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చిరంజీవి, స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాల అధికారి వెంకటేశ్వరరావు, డిపిఓ అనుపమ, ద్వామ పిడి జోసఫ్, జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్, ఎంపీడీవో మల్లికార్జున, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామటిడిపి అధ్యక్షుడు వర్ధినేని వెంకటరావు, క్లస్టర్ ఇంచార్జ్ చిత్తారి మల్లికార్జున, గ్రామ నాయకులు కారసాల శ్రీను, రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు కారసాల బ్రహ్మనాయుడు, చిత్తారి శ్రీను, మండల స్థాయి నేతలు పాల్గొన్నారు.







ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 4)
మండల కేంద్రమైన పొన్నలూరు, పలు గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ముస్తాబు చేశారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహ సమీపంలో యాదవ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె రోశయ్య, నరాల గంగయ్య, దేవరాల వెంకటేశ్వర్లు, పెరుగు కోటేశ్వరరావు, కృష్ణ, కాటేపల్లి అశోక్ బాబు, మల్లెబోయిన వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

అనంతలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టెంబర్ 4)
మండలంలోని కొరిశపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సింబోతుల సత్యనారాయణ అక్క రాగం అనంతలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతలక్ష్మి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఒక్క చుక్క రక్తం.. ఒక నిండు ప్రాణం..!
రక్తదాతలకు సినీ నటుడు శ్రీకాంత్ అభినందన



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టెంబర్ 4)
రక్తదానం మానవత్వానికి ప్రతీక అని, మహాపుణ్య కార్యమని ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ అన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలు నిజమైన హీరోలని కొనియాడారు. కడప నగరంలోని పీఆర్ఆర్ఎం ఫార్మసీ కళాశాలలో ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రొద్దుటూరుకు చెందిన తెలుగు సినీ నిర్మాత కె రామకృష్ణ గౌరవ అధ్యక్షుడిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసి, అత్యవసర సమయాల్లో ఎంతోమందికి రక్తాన్ని అందిస్తూ సేవలందిస్తున్న కడప సమాచార పౌర సంబంధాల శాఖలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న పిఎండి సోహైల్ అలీ ఖాన్‌ను సినీ నటుడు శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను అభినందిస్తూ జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఒక వ్యక్తి చేసే రక్తదానం మరో వ్యక్తి ప్రాణాలను కాపాడే అమూల్యమైన సేవ అని అన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, సరైన సమయంలో రక్తం అందకపోతే ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి సమయంలో రక్తదాతలు అందించే రక్తం ఒక కుటుంబానికి తిరిగి ఆనందాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం.. ఒక మనిషి మరో మనిషికి ఇవ్వగలిగే అత్యంత విలువైన కానుక రక్తం. మనం చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టగలదు. అందుకే ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానానికి ముందుకు రావాలి" అని శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడిగా హాజరైన సినీ నిర్మాత కె రామకృష్ణ మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. సమాజంలో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రక్తదాతలు, సామాజిక సేవకులు, ట్రస్ట్ ప్రతినిధులు, వైద్య, విద్యా రంగాలకు చెందిన ప్రముఖులు, సినీ అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. "రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి.. నిజమైన హీరోలుగా నిలవండి" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

షేక్ వలీసాహెబ్ సేవలు చిరస్మరణీయం
గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మొదటి వర్ధంతి కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టెంబర్ 4)
యర్రగొండపాలెం ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం మొట్టమొదటి గౌరవాధ్యక్షులుగా సేవలందించిన షేక్ వలీ సాహెబ్ మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయనతో ఉన్న అనుబంధాన్ని, సంఘం అభివృద్ధికి చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ షేక్ వలీ సాహెబ్ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. గ్రామీణ వైద్యుల సంఘం ఏర్పాటైన తొలినాళ్లలోనే గౌరవాధ్యక్ష బాధ్యతలను స్వీకరించి సంఘం బలోపేతానికి తనవంతు సహకారం అందించారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సేవల ప్రాధాన్యతను గుర్తించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా గ్రామీణ వైద్యులను ప్రోత్సహించేవారని గుర్తుచేశారు. షేక్ వలీ సాహెబ్ వృత్తిపరమైన బాధ్యతలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనేవారని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేసేవారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి వృత్తిపరమైన సమస్యలపై ఆయన ఎప్పటికప్పుడు స్పందించేవారని తెలిపారు. ఆయన మరణించి ఏడాది గడిచినా గ్రామీణ వైద్యుల సంఘం సభ్యుల హృదయాల్లో ఆయన జ్ఞాపకాలు చెరిగిపోలేదని అన్నారు. సంఘం మొట్టమొదటి గౌరవాధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామీణ వైద్యులు షేక్ వలీసాహెబ్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. క్రమశిక్షణ, సౌమ్యత, అందరినీ కలుపుకుపోయే స్వభావం ఆయన ప్రత్యేకతలని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమం అనంతరం షేక్ వలీసాహెబ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు పి జాషువా, టి మస్తాన్‌రెడ్డి, పి ఇస్మాయిల్ ఖాన్, పి బాలకోటి, బి వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఎప్పుడిస్తారు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)
ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని మహిళలకు ఎన్నికల నాడు కూటమి ఇచ్చిన మాట, నీటి మూటగా మారిందని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని వారం రోజులు పాటు నిర్వహిస్తున్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్థానిక చైతన్య నగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందుగా మహిళలకు అనేక ఆకర్షణీయ పథకాలు చూపి ఓట్లు దండుకున్న ప్రభుత్వం గద్దెనెక్కినాక మాట మరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని, చౌక ధరల దుకాణాల్లో బియ్యంతో పాటు నాణ్యమైన కందిపప్పు, నిత్యవసర సరుకులు ఇస్తామని చెప్పిన మాట నేటికీ అమలులోకి రాలేదని అన్నారు. పెరుగుతున్న ధరలతో పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం ఆర్భాటంగా అన్ని అమలు చేశామని చెప్పుకోవడం విచిత్రంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికలనాడు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతుంటే, మరొకవైపు పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్నాయని అన్నారు. కరెంట్ చార్జీలు, విద్యా వైద్య ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేక, ఖర్చులు భరించలేక ప్రజలు అప్పులపాలు అవుతున్నారని అన్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాని కి ఐద్వా నగర అధ్యక్షురాలు బి.గోవిందమ్మ, అధ్యక్షతవహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు యస్ అనిత, డి తిరుపతమ్మ, ఎం సుబ్బరత్తమ్మ, సిహెచ్ గురవమ్మ, యం నాగమణి, కె శిరీష, వి శ్రావణి, ఆర్ సుబ్బులు, డి వెంకటమ్మ, పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com